# సాతిస్నేహం!

[illegible]

లక్ష్మణరావుది చాలా విలక్షణమైన మనస్తత్వం. తను వేళాపాళా లేకుండా వెళ్ళి స్నేహితుల్ని డిస్టర్బ్ చేస్తుంటాడు. అతని స్నేహితులు మాత్రం అతన్ని ఎప్పుడు పడితే అప్పుడు కలవ కూడదు.

దానికి లక్ష్మణరావు సలక్షణంగా ఒక పథకం రూపొందించాడు!

ఎవరన్నా స్నేహితుడు వచ్చినప్పుడు లక్ష్మణరావు ఖాళీగా ఉన్నాడా సరే సరి! చాలా ఆప్యాయంగా ఎదురెళ్ళి స్వాగత సత్కారాలతో రిసీవ్ చేసుకుని ఆప్యాయంగా లోపలికి తీసుకొచ్చి అతిథి మర్యాదలతో ఉక్కిరి బిక్కిరి చేస్తాడు. అయితే దానికీ ఓ కండిషనుంది! ఆ వచ్చిన వ్యక్తి వల్ల తనకేదన్నా వ్యక్తిగత ప్రయోజనం మాత్రం ఉండాలి.

అలా కాకపోయినా.... లేదా.... తను ఏదన్నా రాతపనిలో నో (అన్నట్టు లక్ష్మణరావు కథలూ గట్రా రాస్తుంటాడు లెండి!) లేక ఏ ఇంగ్లీషు నవల్లో... తెలుగు నవలో పఠనంలో నో ఉన్నప్పుడు ఎవరన్నా వచ్చి పిలుస్తే... ఠకీమని జవాబు చెప్పిస్తాడు కుటుంబ సభ్యులతో.

"వారు లేరండీ... బయటి కెళ్ళారు" అంటుందా ఇంటి ఇల్లాలు.

"మా నాన్నగారు బజా రెళ్ళారండీ" అంటాడు లక్ష్మణరావు సుపుత్రుడు.

"మా డాడీ మార్కెట్ కెళ్ళారండీ" అంటుంది అతని సుపుత్రిక.

అంటే.... అందరూ ఒకేసారి ఇలా అంటారని కాదు అర్థం!

ఒక్కోసారి ఒక్కొక్కరు పై జవాబులు చెప్పేలా ఏర్పాటు చేస్తాడు లక్ష్మణరావు.

అక్కడికీ ఆ వచ్చిన వాళ్ళు లక్ష్మణరావు కుటుంబ సభ్యుల్ని క్రాస్ చేస్తూనే ఉంటారు.

"స్కూటరుంది కదండి" అంటారు కొందరు.

"ఎవరో వచ్చి బుల్లెట్ మీద తీసు కెళ్ళారండీ" అంటూ వెతుక్కోకుండా జవాబిస్తుందతని భార్య.

"బూట్లు వాకిట్లో కనిపిస్తున్నయ్ కదు బాబూ!" అంటారు మరి కొందరు.

"మా నాన్న గారికి ఆరు జతల బూట్లున్నయ్యండీ! ఈ రోజు బ్రౌన్ కలర్ బూట్లు వేసు కెళ్ళారు" అంటాడు వాళ్ళబ్బాయి స్పాంటేనియస్‌గా.

"ఆ దగ్గు మి నాన్నగారిది కాదా పాపా?" అని అడుగుతారు ఇంకొందరు.

"అబ్బే! మా డాడీది ఐరన్ హెల్తండీ! దగ్గులు... తుమ్ములు ఆయన్ని చూస్తే చాలు వెనక్కి తగ్గాల్సిందే!" అంటుందా అమ్మడు.

లక్ష్మణరావు తన కుటుంబ సభ్యుల కిచ్చిన రిహార్సల్ అలాంటిది మరి!

ఇంకేం చేస్తారు పాపం?!! ఆ పిలిచిన వాళ్ళు వచ్చిందారినే వెళ్ళి పోతుంటారు మళ్ళీ కలుస్తామని చెప్పమంటూ.

కుటుంబ సభ్యు లందర్నీ... వాళ్ళ నటనా చాతుర్యానికి తెగ మెచ్చుకుని... తిరిగి తన పనిలో మునిగి పోతుంటాడు లక్ష్మణరావు మీసం ఒక్కసారి తడుముకుని.

ఇక లక్ష్మణరావు తన స్నేహితుల ఇళ్ళకి వెళ్ళినప్పుడు ఎలా ప్రవరిస్తాడో చూద్దాం!

ఒకసారి ఒక స్నేహితు డింటికి వెళ్ళాడు లక్ష్మణరావు. అప్పుడతను ఆఫీసుకు శెలవు పెట్టి మరీ రిలయన్స్ కప్ వన్‌డే మాచ్ చూస్తున్నాడు టి.వి.లో. ఇండియా బాటింగ్... ఆస్ట్రేలియా బౌలింగ్. బాది పారేస్తున్నారు మన వాళ్ళు! ఉత్సాహంగా ఉంది క్రికెట్ మాచ్!

బయట నిలుచున్న ముసలి తల్లి గారితో లోపలకు కబురు పెట్టాడు తను వచ్చినట్టు.

లోపలికి రమ్మనమనీ.... టీ.వీ. చూడమనీ పిలు పొచ్చింది లోపల నుంచి.

చాలా అర్జంటు... ఒక్కసారంటే... ఒక్కసారి బయటికి వచ్చి వెళ్ళమని మళ్ళీ కబురు చేశాడు లక్ష్మణరావు.

అతను విసుక్కుంటూనే బయటి కొచ్చాడు... "త్వరగా చెప్పు బ్రదర్. అవతల మాచ్ పోతోంది" అన్నాడు.... అసహనంగా.

క్రికెట్ మాచ్ గురించి ఇంత సంబర పడు తున్నావ్ నేనొచ్చింది మీ అమ్మాయికి మాచ్ గురించి" అన్నాడు లక్ష్మణరావు.

దాంతో అతని స్నేహితుడికి చల్లబడక తప్పలేదు. "అయిపోయింది... అయిపోయింది!" అంటూనే అతన్ని గంటన్నర వరకూ బోరుకొట్టేశాడు లక్ష్మణరావు.

"సరే.... అలాగే" అంటూ వింటున్న అతని నెత్తిన బాంబు పేల్చేశాడు చివరికి... గోత్రం ఒకట్టే పోయిందంటూ. దాంతో అతను బెంబేలెత్తి పోయి కూతురు మాచ్ పోయింది.... అవతల క్రికెట్ మాచ్ కూడా పోయిందన్న విచారంతో... "వస్తాను బ్రదర్! నంబర్ టూకి వెళ్ళా"లంటూ వంకపెట్టి వెనక్కి తిరిగి చూడకుండా ఇంట్లోకి పరుగెత్తాడు.

మరోసారి... మరో స్నేహితు డింటి కెళ్ళేసరికి అతను ఫామిలితో సహా ఏదో ఊరికి ప్రయాణ మవుతున్నాడు. రిక్షాలని పిలవటానికి కుర్రవాడిని కూడా పంపాడతను.

"మీ ఆఫీసరు నీ మీద చాలా కోపంగా ఉన్నాడని... మీ ఆఫీసులో పనిచేసే మా బాబాయి చెప్పాడు. నేను మా బాబాయితో నీ మీద మంచిగా చెప్పిస్తాను అంటూ మాటల్లో పెట్టి వాళ్ళ ప్రయాణం గంట వాయిదా వేయించాడు. మింగలేక కక్కలేక వింటూ ఉండి పోయి... లక్ష్మణరావు వదిలి పెట్టిం తర్వాత బతుకుజీవుడా! అంటూ బయట పడ్డాడు తను.

ఇలా చెప్పుకుంటూ పోతే... లక్ష్మణరావు విలక్షణ మనస్తత్వ విన్యాసాలు చాలా ఉంటాయి. మన కథ కవసర మయినంత వరకూ మరొక్కటి చెప్పుకొంటే చాలు!

ఇంకోసారి... మరో స్నేహితు డింటికి వెళ్ళాడు లక్ష్మణరావు. అప్పటికి టైం... రాత్రి పది గంట లయింది. ఆ స్నేహితు డింటి... తలుపులు మూసేసి ఉన్నయ్. లైట్లు తీసేసి ఉన్నయ్. ఫ్యాన్ లోపల నుంచి సన్న సన్నగా గుసగుసలు! గాజుల గలగలలు వినిపిస్తున్నయ్. అసలు సంగ తేమిటో ఆ మాత్రం అర్థం చేసుకోలేని మూర్ఖుడు కాదు కదా లక్ష్మణరావు? కనీసం.... అప్పుడయినా... చప్పుడు చెయ్యకుండా ఇంటికి తిరిగి వెళ్ళి పోకూడదూ?

అహఁ!

అలా చేస్తే... అతని పేరు లక్ష్మణరా వెందుకవుతుంది?

ముందు తలుపుల మీద వేలి కణుపులతో కొట్టాడు.

లోపలి నుంచి గుసగుసలు. గాజుల శబ్దాలు ఆగిపోయినయ్!

కానీ ఎవరూ వచ్చి తలుపులు తియ్యలేదు.

ఈసారి లక్ష్మణరావు అరిచేత్తో తలుపు తపతపా బాదాడు. (కాలింగ్ బెల్ కనపడ లేదేమో పాపం!)

ఈసారీ తలుపులు తెరుచుకో లేదు. కసి రేగి పోయింది లక్ష్మణరావులో.

అతని పేరు పెట్టి పిలుస్తూ... గట్టిగా బాదాడు తలుపుల్ని... అది కూడా విడవకుండా...!

ఇక తప్పదను కున్నాడో... ఏమో... అతని స్నేహితుడు భార్యతోటి సురత బంధాన్ని తెంచుకుని... భగభగ మండుతూ వచ్చి విసురుగా తలుపు తీశాడు... లైటు వేసి. ఛడామడా తిడదా మనుకున్న అతని స్నేహితుడి గొంతు... లక్ష్మణరావు చేతిని చూడగానే మూగ బోయింది. అతను వచ్చే లోపుగా జేబులోంచి వంద రూపాయల నోటు తీసి

రడీగా ఉంచుకున్నాడు లక్ష్మణరావు.

"ఏమిటిది?" అన్నా దతను.

"ఇంత మతి మరుపయితే ఎలాగోయ్? ఇది నేను నీ దగ్గర ఆరు సంవత్సరాల క్రితం అప్పుగా తీసుకున్న వంద. ఇందా! ఇప్పుడు నీ కివ్వకుండా వెళ్ళిపోయాననుకో దీన్ని మా ఆవిడ నా జేబులోంచి ఘరానాగా తస్కరించిపులుసుకు... కూరకు నజరానాగా ఇచ్చేస్తుంది! అందుకనే... ఎంత రాత్రయినా సరే... నీ కిచ్చి తీరాలని తలుపు కొట్టానోయ్. సారీ! పాపం నువ్వు నిద్రా... దేవతా ఒళ్ళో... హాయిగా శయనించావో ఏమో?! అన్నాడు నర్మగర్భంగా.

పాపం అతని బాధ అతనిది!

"థాంక్సోయ్..." అన్నాడు ఆవలిస్తూ.

"అసలీ నోటు నీకు తీసుకొచ్చి ఇవ్వటానికి ఓ కథ ఉందోయ్" అంటూ... ముప్పావు గంట పైన నిల్చోబెట్టేశాడు– లక్ష్మణరావు– అతన్ని.

చివరి కతను స్పృహ తప్పి పడి పోయినట్టు నటిస్తే గానీ లక్ష్మణరావు అతన్ని వదలి పెట్టలేదు.

ఆ తరువాత అతను ఆపురావురు మంటూ వెళ్ళి... రసానందానికి మధ్యలో విఘాతం కలగటంతో బావురు మంటున్నట్టుగా పడి ఉన్న భార్యని ఓదార్చి ఆమెను రంజింప జేశాడు.

"మీ స్నేహితుడి కసలు బుద్ధుందా?" అంది అతని భార్య కోపంగా.

"ఉండు యివ్వాళ్టితో వా డంటే నా క్కూడా చిర్రెత్తిపోయింది. బుద్ధి వచ్చేట్టు చేస్తాను" అన్నాడు ధృడంగా.

"ఏం చేస్తారు? ఎలా చేస్తారు?"

"చూస్తూవుండు" అన్నాడతను.

అతని పేరు ప్రతాప్. చాలా పట్టుదలగల వ్యక్తి. ఆ రోజు నుంచీ అతను అవకాశంకోసం పొంచి చూడటం మొదలుపెట్టాడు.

రెండు మూడుసార్లు కావాలని లక్ష్మణరావు యింటికి వెళ్ళాడు.

ప్రతాప్‌తో అతనికి పనిలేకపోవటంతో ఇంట్లో వుండీ లేడనిపించాడు. లక్ష్మణరావు.

"అలాగటండీ! సరేలెండి! మళ్ళీ వచ్చి ఆయన ఇంట్లోనే వున్నప్పుడు కలుస్తాలెండి" అని వ్యంగ్యంగా అని 'కామ్'గా వెళ్ళిపోయాడు.

ఆ తరువాత నాలుగు రోజులకి..... ప్రతాప్ హడావుడిగా లక్ష్మణరావింటికి వచ్చాడు. బయటి నుంచి కేకేశాడు.... గట్టిగా.

ఆ టైంలో .... లక్ష్మణరావు.... ఇర్వింగ్ పాలస్ నవల చదువుతూ అందులోని ఘాటైన సన్నివేశానికి మెలికలుతిరిగిపోతున్నాడు. అంత రస కందాయకంలో అతను ప్రతాప్ మాట్లాడటానికి సుముఖంగా లేడు.

దగ్గరవున్న శ్రీమతికి సంజ్ఞచేసి లేరని చెప్పి పంపించెయ్య మన్నాడు.

"ఇప్పుడే ఎవరో వచ్చి ఇండోసుజకి మీద తీసుకెళ్ళారండీ" అని జవాబిచ్చింది లక్ష్మణరావు





శ్రీమతి.

"ఎంతసేపట్లో వస్తారండి? అన్నాడు ప్రతాప్.

"తెలియదండీ."

"ఈ రాత్రి కూడా రారాండీ?" అన్నాడు ప్రతాప్.

"తెలియదండీ."

"సర్లేండి ఏం చేస్తాం. నేను దురదృష్ట వంతుణ్ణి" అన్నాడు ప్రతాప్.

"అదేంటండీ?" అంది లక్ష్మణరావు భార్య.

"ఆ సంగతి మీకు. చెప్పినా అర్ధంకాదులెండి! మీవారితో తరవాత మాట్లాడతాలెండి" అని వెళ్ళిపోయాడు.

అంతా పొంచివిన్న లక్ష్మణరావు మళ్ళీ మీసం మీద చెయ్యివేసుకున్నాడు

'ఇతరుల ఏకాంతాన్ని...... విలువైన టైముని వేస్టుచెయ్యటం నా జన్మహక్కు! కాని..... నాటైం మాత్రం నా యిష్టం' అనుకున్నాడు సగర్వంగా.

మర్నాడు సాయంత్రం బజారులో లక్ష్మణరావు స్నేహితులంతా నిలేశారతన్ని "వాట్ బాస్ నిన్న రాత్రి నువ్వు రాలేదెందుకని.... అరెరెరె...." అన్నారు.

లక్ష్మణరావులో ఒకటే ఆరాటం!

"నేను రాకపోవటమేమిటి? ఎక్కడికి?" అన్నాడు ఆతృతగా.

"ఏం చేప్పమంటావు గురూ? ఆహా! ఎన్ని ఐటమ్స్?!"

"ఏమిటో య్ అది..... ఐటమ్స్ ఏమిటి?" నిలవలేక పోతున్నాడు లక్ష్మణరావు.

"చికెన్ దోప్యాజ్.... కాజూ చికెన్ పకోడా..... మటన్ ఫ్రై.... ప్రాగ్‌మసాలా.... మొఘల్ బిరియానీ.... అబ్బ! ల్ఫ్!"

"నోరూరిపోతోంది లక్ష్మణరావుకి.

"ఎక్కడ ఇదంతా?" అంటూ అరిచాడు గట్టిగా.

"షారీ! ముందుది వెనుక..... వెనుకది ముందు చెపుతున్నాం.... నాన్‌వెజ్‌కన్నా ముందు బూజింగ్....! ఓహ్! ఎంత బ్రహ్మాండమయిన వెట్‌పార్టీ! రాయల్ సెల్యూట్.... షివాస్‌రీగల్.... జానీవాకర్.... అమెరికన్ జిన్.... షాంపేన్.... జర్మన్ బీర్.... తాగినవారికి తాగినంత మహదేవ!"

నాలుక పిడచకట్టుకుపోయింది లక్ష్మణరావుకి. "ఎక్కడ? ఇదంతా ఎక్కడ? ఎవరు ఏర్పాటు చేశారు?" గొంతు తడారిపోతుండగా పొడిగా అరిచాడు.

అతన్ని పట్టించుకొలేదు అతని స్నేహితులు.

"మన లక్ష్మణరావు యింతమాత్రానికే కొంకర్లు పోతున్నాడు..... ఇక అసలు విషయం కూడా చెప్పేస్తే గింగిరాలు తిరిగిపోయి.... మూర్ఛవచ్చి పడిపోతాడేమో....." అన్నారు.

"చంపేస్తున్నారోయ్! చెప్పిచావండోయ్ ఏమిటో అది!" చిందులుతొక్కాడు లక్ష్మణరావు.

"మందు..... విందుతో పాటు మగువల పొందు కూడా ఎంత ఘనంగా ఏర్పాటుచేశాడొ య్....వహ్వా!"

"మగువల పొందా....?" దాదాపు పిచెక్కినట్టు అరిచాడు లక్ష్మణరావు.

'ఏం చెప్పమంటావ్ లక్ష్మణరావు....? పెద్దాపురం పాప..... గుడివాడ గిరిజారాణి..... చిలకలూరిపేట అలకనంద...! జున్నుముక్కల్లా వున్నారు కదూ?! ఆ వంపులు... ఆ సొంపులు.... హె హె! రాత్రి పార్టీకి రాని నీ దురదృష్టాన్ని ఏమని వర్ణించమంటావొయ్ పూర్‌ఫెలో!"


"ఎవరు? ఎవరీ ఏర్పాట్లు చేసింది?" ఆవేశంగా అన్నాడు లక్ష్మణరావు.

"ఇంకెవరోయ్.... మన ప్రియతమ స్నేహితుడు ప్రతాప్....!! అతనికి లాటరీలో పది లక్ష లొచ్చాయిగా.... ఆ సందర్భంలో...."

"ఏమిటి ప్రతాప్‌గాడికి లాటరీలో పది లక్ష లొచ్చినయ్యా..... నన్ను వదిలేసి.... మీ అందరికీ మందు.... విందు.... పొందుల పార్టీ ఇచ్చాడా? ఇడియట్! వాడికి కళ్ళు నెత్తిమీదకొచ్చినయ్యన్న మాట....! ఇప్పుడే తేల్చేస్తాన.... వాడి సంగతి!" అంటూ ఆఘమేఘాలమీద ప్రతాప్ ఇంటికి దౌడుతీశాడు.... స్కూటర్‌మీద.

"రావొయ్ రా! లక్ష్మణరావ్.... ఊరకరారు మహాత్ములు! రా! ఆ కుర్చీలో కూర్చో. సారీ......"


# పెండ్లికి ముందు
# పెండ్లి తరువాత



అన్నిరకములైన వ్యాదులను ఇంకా నపుంసకత్వాన్ని హస్త ప్రయోగము వలన నరాల బలహీనతకు స్వప్నమందు వీర్యస్ఖలనము. వలన బలహీనతకు (V.D) గనే రియా, సిఫిలిస్, ఇంకా. సంతానము లేని వారు. సంతామును కలిగించుకొండి. ఈ వ్యాదులకు సుమారు. ఎన్నో సంవత్సరములు అనుభవము గల. డాక్టరు. ఎమ్. ఎస్. మల్లిక్, (GOVT. Regd) గారితో చికిత్స పొందవలెను. వీరి చికిత్స నుండి వేలాది ప్రజలు రోగముల నుండి సుఖపడినారు.

సూచనము:- మీరు ఏ రోగము ఉన్నా పరస్థలము నుండి నైనా పోస్టుద్వారా పత్రము వ్యవహరించు కొని మందులు పోస్టుపార్సల్ ద్వారా తెప్పించు కొని ఉపయోగించుకొనవచ్చును. మీరు, మీ దాంపత్యమును సుఖము పొందండి.

సంప్రదించు వేళలు :

ఉదయం. 9 గం. నుండి

సాయంత్రం. 8 గం. వరకు

ఆదివారం కూడ పనిచేయును.

## మల్లిక్ డిస్పెన్సరి.

34/2, శ్రీహరి కాంప్లెక్స్.

సాగర్ థియేటర్ ప్రక్కన,

కెంపే గౌడ రోడ్డు.

**బెంగుళూరు. 560 009**



**నూతనయవ్వనంపొందండి!**
**సంతానవంతులు కండి!**
**చర్మ వ్యాధుల నుండి**
**విముక్తులు కండి.**

హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేక పోవుట, సమస్త చర్మ వ్యాధులకు ఆయుర్వేద చికిత్స! పోస్టు ద్వారా చికిత్స కలదు.

-ప్రతి నెల క్యాంపులు-

**రాజమండ్రి** : ప్రతి నెల 1, 16 తేదీలలో "హోటల్ అశోకా"లో, కోటగుమ్మం వద్ద

**కాకినాడ** : ప్రతి నెల 2, 17 తేదీలలో "వీనస్ ఎ.సి లాడ్జి", కల్పన టాకీస్ ఎదుట.

**భీమవరం** : ప్రతి నెల 3, 18 తేదీలలో "షణ్ముఖ లాడ్జి"లో.

**ఒంగోలు** : ప్రతి నెల 9వ తేదీ "హోటల్ శ్రీకన్య" ఎ. సి, ట్రంక్ రోడ్.

**ఖమ్మం** : ప్రతి నెల 25వ తేదీ "హోటల్ కిన్నెర" ఎ. సి, బస్టాండ్ దగ్గర.

(గమనిక : ప్రతి కేంద్రంలో సమయం ఉ॥ 10 గం. నుండి రాత్రి 10 గం॥ వరకు) !

పై తేదీలు మినహా మిగిలిన దినములలో డాక్టర్‌గారు గుడివాడ క్లినిక్‌లో వుంటారు.

## డా॥ డి. మార్కండేయులు

ఆయుర్వేద భిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్,

పార్కు రోడ్, గుడివాడ-521 301

ఫోన్స్ : 522 & 540

# న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఏ.ఎల్ఎల్.బి.

## మోటార్ ఏక్సిడెంట్ కల్వర్టు పడిపోవడం వలన జరిగితే నష్టపరిహారం హైవేస్ వారు ఇచ్చుకోవాలి

దక్షిణ ఆర్కాట్ జిల్లాలో 1960 సంవత్సరం 14 తేదీన ఉదయం 5.30 గంటలకు రోడ్డుపై వస్తున్న బస్సు కల్వర్టు పడిపోవడం వలన ప్రవహిస్తున్న గెడ్డలో పడిపోయింది. ఫలితంగా సంతాన్.గోపాలన్ మరణించాడు. అతని తల్లిదండ్రులు నష్టపరిహారం కొరకు మోటారు యజమాని మీద, ఇన్సూరెన్సు కంపెనీ మీద, తమిళనాడు హైవేస్ డిపార్టుమెంట్ మీద 25,000 రూపాయలకు దావా వేశారు. కోర్టు వారు ప్రమాదం జరగడానికి డ్రైవర్ తప్పు లేదని, ఇన్సూరెన్స్ కంపెనీ వారి బాధ్యత కూడా లేదని వారిపై దావా కొట్టి వేశారు. కల్వర్టు కూలిపోవడం హైవేస్ డిపార్టుమెంట్ వారి నిర్లక్ష్యం వలన జరిగింది గనుక హైవేస్ డిపార్టుమెంట్ వారు 9100 రూపాయలు నష్ట పరిహారం క్రింద చెల్లించాలని కోర్టు వారు తీర్పు చెప్పారు. ఈ తీర్పుపై తమిళనాడు ప్రభుత్వం వారు హైకోర్టుకు అప్పీలు చేశారు. గోపాలన్ తల్లిదండ్రులు నష్టపరిహారం క్రింద 5000 రూపాయలు అదనంగా ఇవ్వాలని హైకోర్టుకు విన్నవించుకున్నారు. కాని హైకోర్టు వారు అప్పీలును అనుమతించి క్రింది కోర్టు తీర్పును కొట్టి వేశారు. ఈ తీర్పుపై నష్టపరిహారం కోసం సుప్రీమ్ కోర్టుకు అప్పీలు పెట్టుకున్నారు. వృధాచలం హైవేస్ అసిస్టెంట్ ఇంజనీర్ మరియు కడలూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భారీ వర్షాల వలన కల్వర్టు పడిపోయినట్లు రిపోర్టు ఇచ్చారు. కాని కల్వర్టు భద్రతకు తీసుకున్న చర్యలు వివరించలేదు. ఈ రిపోర్టు ఆధారంగా భారీ వర్షాల వలన కల్వర్టు పడిపోయినట్లు హైకోర్టు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. భారీ వర్షాలు, వరదలు వస్తాయని హైవేస్ డిపార్టుమెంట్ తెలుసుకుని ఉండాలి. ముందు జాగ్రత్త చర్యగా కల్వర్టులు, బ్రిడ్జిలు మరమ్మత్తులు చేయాలి. అటువంటివి చెయ్యకుండా భారీ వర్షాల వలన కల్వర్టు పడిపోతే హైవేస్ డిపార్టుమెంట్ వారు బాధ్యత నుంచి తప్పించుకొనలేరు. తమిళనాడు ప్రభుత్వం హైకోర్టుకు అప్పీలు చెయ్యకుండా ఉండవలసింది. హైకోర్టు వారు దావా కొట్టి వెయ్యడం అన్యాయం గనుక హైకోర్టు తీర్పును సుప్రీమ్ కోర్టు వారు 1986 నవంబర్‌లో కొట్టి వేస్తూ తీర్పు చెప్పారు. 14000 రూపాయలు నష్టపరిహారం వడ్డీతో సహా చెల్లించాలని కూడా తీర్పు ఇచ్చారు. □

అన్నాడు ప్రతాప్ చాలా సౌమ్యంగా.

"దేనికి సారీ!" కోపం చిందుతోంది కుర్చీలో కూర్చున్న లక్ష్మణరావు గొంతులో.

"మా మిసెస్.... పైవీధిలో తెలిసిన వాళ్ళింటికి పేరంటానికి వెళ్ళిందోయ్. నీకు కాఫీ యివ్వలేనందుకు!"

"అద్సరే! ఇంత మిత్రద్రోహం చేస్తావా?" సూటిగా, ఘాటుగా అడిగేశాడు లక్ష్మణరావు కుండబద్దలుకొట్టినట్టుగా.

"నేనా? నీకా? ద్రోహమా? ఏమిటి లక్ష్మణరావ్.... కొత్తగా మాట్లాడుతున్నావ్?" ఆశ్చర్యంగా అడిగాడు ప్రతాప్.

"నీకు లాటరీలో పది లక్షలొచ్చాయట నిజమేనా?"

"నిజమే!"

"రాత్రి నువ్వు మనవాళ్ళందరికీ తాగుడు..... తిండి..... తరుణీల పార్టీ ఇచ్చావట నిజమేనా?"

"నిజమే!"

"దానికి నన్ను కూడా ఆహ్వానించాలన్న ఇంగిత జ్ఞానం కూడా లేకపోయిందా నీకు?" ఉద్రేకంగా అన్నాడు లక్ష్మణరావు.

"నేను..... నిన్ను ఆహ్వానించలేదా? ఏమిటి లక్ష్మణరావు ఈ తప్పుడు అభియోగం?" శాంతగానే అన్నాడు ప్రతాప్.

"నువ్వు..... నన్ను.... ఆహ్వానించావా?" ఈసారి నిర్ఘాంతపోయింది లక్ష్మణరావు.

"ఆహ్వానించుదామనే మీ ఇంటికి వచ్చాను లక్ష్మణరావ్! నీ స్కూటర్.... కారిడార్‌లో నేవుంది. నీ బూట్లు గుమ్మంముందే వున్నయ్! అయినా నా దురదృష్టం!నువ్వింట్లో లేవని సాక్షాత్తూ నీ అర్ధాంగి చెప్పింది. రాత్రికి వస్తాడా? అని కూడా అడిగాను అక్కడికీ. తెలియదని చెప్పింది మీ శ్రీమతి. ఇలాంటి పార్టీ యిస్తున్నానని మీ ఆవిడతో ఎలా చెప్పి.... నీకు కన్వేచెయ్యగలను? మీ ఆవిడ చెప్పుచ్చుకు కొట్టదూ నన్ను! అందుకని.... నిరాశతో నిస్పృహతో వెనక్కి తిరిగి వెళ్ళిపోయాను లక్ష్మణరావ్! ఇందులో నా తప్పేమున్దన్నా వుందా? నువ్వే చెప్పు" అన్నాడు ప్రతాప్ వేడికోలుగా.

లక్ష్మణరావు ముఖంలో కత్తివాటుకి నెత్తురు చుక్కలేదు. గాలితీసిన బెలూన్‌లా కుప్పకూలి పోయాడు!

"సారీ! ప్రతాప్. తప్పు నీదికాదు నాదే.... నాదే...." అంటూ మెల్లగా గొణిగాడు లక్ష్మణరావు.

"ఏమిటి లక్ష్మణరావ్.... తప్పు నీ దేమిటి? అదేమిటి ఫ్రెండ్! నా కేమీ అర్థంకావటం లేదు" అమాయకంగా ముఖంపెట్టాడు.

మరుక్షణంలో.... ముఖంచెల్లని లక్ష్మణరావు అక్కడలేడు. అతనెక్కిన స్కూటర్ స్టార్టయ్యింది భారంగా.

ఆ తరువాత ప్రతాప్ ఎప్పుడు లక్ష్మరావు యింటికి వెళ్ళినా.... అతను ఇంట్లో లేడనే సమాధానం రాలేదు.

"ఏం చేస్తారు? ఎలా చేస్తారు? అని సవాల్ విసిరావుగా లక్ష్మణరావు విషయంలో?ఇప్పుడర్థ మయిందా మన ప్రతాపమేమిటో?" అన్నాడు ప్రతాప్ శ్రీమతిని దగ్గరగా తీసుకుని నలిపేస్తూ.

"ఏమండీ? మీ కసలు లాటరీలో పది లక్షలు రాకుండానే.... మీ రసలు ఎలాంటి పార్టీ ఇవ్వకుండానే.... మీ స్నేహితులలో లక్ష్మణరావు కలా చెప్పించారు కదా..... రేపెప్పుడన్నా వీళ్ళలో ఒకడు అసలు నిజం లక్ష్మణరావుకి చెప్పేస్తేనో.....?" అంది అనుమానంగా.

"వాళ్ళిప్పుడు చెప్పేసినా మనకు నష్టం లేదు" అన్నాడు ప్రతాప్.

"ఎందుకని?"

"అనుకున్నది సాధించానుగా? లక్ష్మణరావుని లొంగదీశానుగా? ఆ బెదురు బెదురుగానే వుంటుంది అతనిలో..... దట్సాల్."

"మొత్తానికి ఘటికులనిపించారు" అంది అతన్ని మీదకు లాక్కుంటూ.

లైటు సిగ్గుపడి ఆరిపోయింది. □